# ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 22.05.2017** **సమయం : 1815 గంటలు**

### ముఖ్యాంశాలు

**1.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్యాక్షన్ హత్యలను ఉక్కుపాదంతో అణిచివేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

**2.** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పత్తికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నారాయణరెడ్డి హత్య కేసును సీబీఐ దర్యాప్తుకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో విశ్వాసం లేదని ఆపార్టీ గవర్నర్‌కు విజ్ఞప్తి చేసింది.

**3.** పండిట్ దిన్‌దయాళ్ సిద్ధాంతాలను ప్రజల్లో ప్రచారం చేయాలని, సమాజంలో పేదలు, బలహీనవర్గాల జీవితాలు బాగుపడటానికి పాటుపడాలని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అమిత్ షా పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**4.** తెలంగాణ ఎంసెట్ ఫలితాలు ఈ రోజు విడుదలయ్యాయి. ఫలితాల్లో బాలురు ముందంజలో ఉన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో మొదటి పదింటిలో ఆరు ర్యాంకులు, వ్యవసాయం ఫార్మసీల్లో ఐదు ర్యాంకులు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు లభించాయి.

--------------

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్యాక్షన్ హత్యలను ఉక్కుపాదంతో అణిచివేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోలవరంలో ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన కర్నూలు జిల్లాలో నిన్న వైఎస్ఆర్‌పీ నాయకుని హత్యను ఖండించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సమన్వయంతో పనిచేస్తూ శాంతి, సామరస్యాలను కాపాడాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం 9 వేల ఐదు వందల కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు.

- ---------------

వైఎస్ఆర్‌సీపీ పత్తికొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నారాయణ రెడ్డి హత్యకేసు దర్యాప్తును సీపీఐకి అప్పగించాలని ఆ పార్టీ గవర్నర్‌కు విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే దర్యాప్తుపైన తమకు విశ్వాసం లేదని పేర్కొంది. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజ్‌భవన్లో గవర్నర్ నరసింహనక/ వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజకీయ హత్యలను ప్రోత్సహిస్తుందని ఆయన ఆరోపించారు. నారాయణరెడ్డి ఆయన అనుచరుడు సాంబశివుడు హత్యల వెనుక టీడీపీ నాయకులున్నారని ఆయన ఆరోపించారు. అలాంటి హింసాకాండ పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. టీడీపీ నాయకులు నిన్నటి హత్యకు సాక్ష్యాలు లేకుండా చేశారని జగన్ అనానరు. టీడీపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇలాఉండగా.. కర్నూలు ఆస్పత్రిలో పోస్టుమార్టం తర్వాత నారాయణరెడ్డి భౌతికకాయాన్ని బంధువులకు అప్పగించారు. ఇలాఉండగా నారాయణరెడ్డి హత్యకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ నిర్వహించిన కర్నూలు జిల్లా బంద్‌కు మిశ్రమ స్పందన లభించింది. కొన్ని పట్టణాలు, గ్రామాల్లో సాధారణ జనజీవనానికి అంతరాయం కలిగింది. జిల్లాల్లో ఇతర పట్టణాల్లో పరిస్థితి సాధారణంగానే ఉంది.

- ----------------

తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ వినియోగాన్ని, బిల్లులను తగ్గించాలని ..

ప్రయోగప్రాతిపదికన 25 పంచాయితీల్లో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావ్ హైదరాబాద్ సచివాలయంలో ఈ రోజు కార్యలయ సమీక్షాసమావేశంలో ఈ విషయం చెప్పారు. ప్రధానకార్యదర్శి ఎస్పి సింగ్, కమిషనర్ నీతుప్రసాద్ ఇతర అధికారులు హాజరయ్యారు. సంప్రదాయ వీధిదీపాల స్థానంలో ఎల్ఈడీ బల్బులను పెట్టడానికి 25 పంచాయతీలను గుర్తించాడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని మంర్తఇ అధికారులను ఆదేశించారు. ఎల్ఈడీ బల్బుల ప్రాజెక్ట్ అమలుకు 78 పంచాయతీలు ముందుకువచ్చాయని, అయితే 25పంచాయతీల్లో మాత్రమే వీధిదీపాలుగా ఎల్ఈడీ బల్బులను పెట్టాలని నిర్ణయించామని, విదుయత్ వినియోగం, బిల్లుల తగ్గుదలను పరిక్షించిన తర్వాత ప్రాజెక్ట్ను ఇతర పంచాయతీల్లో విస్తరిస్తామని మంత్రి చెప్పారు. పంచాయతీల్లో ఖాళీ పోస్టులు భర్తీ చెయ్యాలని, ప్రమోషన్లుఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

\- ---------------

బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్ షా నల్లగొండ జిల్లా పర్యటన రాజకీయ ఉద్దేశాలతో కూడినదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తమ్కుమార్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదన్నారు. హైకోర్టు విభజన, గిరిజన వశ్వవిద్యాలయం స్థాపన, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. సికింద్రాబాద్ పరేట్గ్రౌండ్స్లో సచివాలయం నిర్మాణాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని ఆయన చెప్పారు. ఏఐసీసీ నాయకులు రాజీవ్శుక్లా మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, పంటలకు గిట్టుబాటుధరల్లేక రైతులు చాల అవస్థలు పడుతున్నారని అన్నారు.

\- ---------

పండిట్ దిన్దయాళ్ సిద్ధాంతాలను ప్రజల్లో ప్రచారం చేయాలని, సమాజంలో పేదలు,

బలహీనవర్గాల జీవితాలు బాగుపడటానికి పాటుపడాలని భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అమిత్ షా పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ రోజు ఆయన నల్లగొండ జిల్లా తెరేట్‌పల్లిలో మూడు రోజుల తెలంగాణ పర్యటనను ప్రారంభించారు. పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అమిత్ షా కేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పేదలకోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. కేంద్రం ప్రారంభించిన పథకాలపైన ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు. 2019 ఎన్నికల్లో తెలంగాణలో పార్టీ అధికారంలోకి వస్తోందని బీజేపీ అధ్యక్షులు ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు అమిత్ షా గ్రామస్థులతో ముచ్చటించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపూ అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. 1999లో నక్సలైట్ల చంపివేసిన పార్టీ నాయకులు మైసయ్యగౌడ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. మూడురోజుల పర్యటనలో అమిత్ షా నల్లగొండ, భోన్‌గిరి, హైదరాబాద్ జిల్లాల్లో పార్టీ కార్యకర్తలతో పలు సమావేశాల్లో పాల్గొంటారు. తెంలగాణలో పార్టీని పటిష్టంచెయ్యడం 2019 ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చెయ్యడం లక్ష్యంగా ఆయన పర్యటన జరుపుతున్నారు.

- ------------

తెలంగాణలో ఎంసెట్ ఫలితాలను ఈ రోజు ప్రకటించిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి పాపిరెడ్డి హైదరాబాద్‌లో ఫలితాలు విడుదల చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో, ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరుకు చెందిన జి.జయంత్ 156 మార్కులతో ప్రథమస్థానం సాధించారు. 155 మార్కులతో శ్రీకాకుళానికి చెందిన రాంప్రసాద్ రెండోస్థానంలో నిల్చారు. 155 మార్కులతో భరద్వాజ్ మూడో స్థానం పొందారు. ఇంజనీరింగ్‌లో మొదటి పది ర్యాంకుల్లో ఆరుఆంధ్రప్రదేశ్ కు, వ్యవసాయం, ఫార్మవిభాగంలో కూడా ఐదు అగ్రర్యాంకులు ఆ రాష్ట్రానికే దక్కాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాపిరెడ్డి మే 12న జేఎన్‌టీయూ నిర్వహించిన ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మా పరీక్షల్లో బాలురు ముందంజలో ఉన్నారన్నారు. ఇంజనీరింగ్‌లో 74.75 శాతం అభ్యర్థులు

అర్హత పొందారని, వ్యవసాయ ఫార్మాలో 86.4 శాతం అర్హత సాధించారని ఛైర్మన్ చెప్పారు. ఇంజనీరింగ్, ఫార్మసి, వ్యవసాయంతో పాటు వివిధ విభాగాల్లో 2, 20,251 మంది పరీక్ష రాశారని తెలిపారు. ర్యాంకులు కార్డులు 25వ తేదీకల్లా అభ్యర్థులకు పంపిస్తారని, 24,26 తేదీల మధ్య ఓఎంఆర్  షీట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పాపిరెడ్డి తెలిపారు.

------------------